సీఎం రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది

విశ్వంభర, ఎల్బీనగర్ : చంపాపేట డివిజన్ పరిధిలోని దుర్గ భవానినగర్ కు చెందిన విజయ గారు గుండెకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుదీర్ రెడ్డి గారిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి గారు అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి గారు మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో

ఆదాయాన్ని పెంచుకోండి

విశ్వంభర, సిద్దిపేట : జిల్లాలో ఇప్పటికే 12,300ఎకరాల పైచిలుకు ఆయిల్‌పామ్ సాగవుతుందని, దాదాపు 12000 టన్నుల ఆయిల్‌పామ్ గెలలను ఉత్పత్తి చేసినట్టు కలెక్టర్ హైమావతి చెప్పారు. 15నుంచి 20రోజులకోసారి ఆయిల్‌పామ్ పంటను కోస్తున్నట్టు తెలిపారు. ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా కొండపాక మండలం బందారం గ్రామానికి చెందిన రైతు నర్రా జైపాల్ రెడ్డి పొలంలో మంగళవారం ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 202526సంవత్సరానికి జిల్లా టార్గెట్ 6500ఎకరాలని, రైతులు తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు ఆయిల్‌పామ్ మొక్కలని నాటాడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టుశాఖ అధికారిణి జి.సువర్ణ, ఆయిల్ ఫెడ్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, కొండపాక డివిజన్ వ్యవసాయ అధికారి బాబు, మండల ఉద్యాన అధికారిణి కౌసల్య, వ్యవసాయ అధికారి శివరామ్, ఉద్యానశాఖ అధికారులు బాలాజి, రమేశ్, మౌనిక, ఏఈఓ ప్రనుషా, ఫీల్డ్ ఆఫీసర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ

విశ్వంభర, ముసాపేట : మూసాపేట మండలం లోని నందిపేట గ్రామంలోనీ మంగళవారం గ్రామప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సూది రెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నోట్ బుక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నందిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి గారు ఖాదర్ యువకులు ప్రవీణ్ కుమార్ శ్రీకాంత్ పోల్కంపల్లి రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు

విశ్వంభర, కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు వారి రక్తన్ని దానం చేశారు.ఈ సందర్భంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కారించి బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గోశాల నిర్మాణానికి భారీ విరాళం

విశ్వంభర, నార్కెట్‌పల్లి : పట్టణంలోని కొండపైన కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ గోశాల నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తానని మాట ఇచ్చి తక్షణమే యాభైయి వేల రూపాయల విరాళం అందజేసిన నార్కట్పల్లి మండలం మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ నాయకులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ఈ సందర్భంగా గోవుల మీద ప్రేమతో గోశాల నిర్మాణానికి అడిగిన వెంటనే విరాళం అందజేసిన దాత సత్తయ్యను, అభయాంజనేయ స్వామి దేవాలయ పునర్ నిర్మాణ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు కార్యక్రమం లో మండల ఆర్య వైశ్య అధ్యక్షులు బిజెపి నాయకులు బిళ్ళకంటి శ్రీకాంత్, కన్నెబోయిన నర్సింహా, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలి

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో మహా ధర్నా
- రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నేతలు

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : కగార్ ఆపరేషన్ పేరుతో మధ్య భారతంలో కొనసాగిస్తున్న మానవ హననాన్ని తక్షణమే నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, రాజకీయ పార్టీల నాయకులు, పౌర హక్కులు, ప్రజా సంఘాల నేతలు ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో పేదరికం, అంతరాలు, అసమానతలు ఉన్నంత కాలం కమ్యూనిజం, మావోయిజం, ఉంటుందని స్పష్టం చేశారు. పాలకులు ఉద్యమకారులను భౌతికంగా నిర్మూలించగలరేమో గానీ, కమ్యూనిజాన్ని, మావోయిజాన్ని అంతం చేయడం ఎవరితరం కాదని వక్తలు ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం దిగివచ్చేంత వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేయడంతో పాటు ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో మహా ధర్నా నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్రంలోని ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్ ప్రభుత్వం తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ, శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. శాంతి చర్చల కమిటీ అధ్యక్షులు జస్టిస్ బి.చంద్రకుమార్, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ జి.హరగోపాల్, కందిమళ్ల ప్రతాపరెడ్డి అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ధర్నాలో 12 వామపక్ష పార్టీలతో పాటు కాంగ్రెస్, బిఆర్ యితర రాజకీయ పార్టీలు, పౌర హక్కుల, మానవ హక్కుల సంఘాలు, కార్మిక, రైతు, విద్యార్థి, యువజన, మహిళా, సాంస్కృతిక, ఆదివాసీ, దళిత, తదితర ప్రజా సంఘాలు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రం తక్షణమే కాల్పుల విమరణ ప్రకటించి, కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని నినదించారు. ఈ మహాధర్నాను ఉద్దేశించి సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభాపక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు, ఎంఎల్ నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్యపద్మ, ప్రముఖ సినీ నటులు ఆర్.నారాయణమూర్తి, కాంగ్రెస్ ఎంపిలు మల్లు రవి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, టిపిసిసి నేతలు చలగాని దయాకర్, ఇందిరా శోభన్, సంధ్యారెడ్డి, కాల్వ సుజాత, టిజెఎస్ అధ్యక్షులు, ఎంఎల్ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, బిఆర్ ఎంఎల్ దాసోజు శ్రావణ్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె.జి.రామచందర్, ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ రాజా, ఆర్ రాష్ట్ర కార్యదర్శి జె.జానకి రాములు, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఎస్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మురహరి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక మండలి చైర్మన్ వెన్నల గద్దర్, విసికె నాయకులు జిలకర శ్రీనివాస్, మాజీ ఎంఎల్ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, భారత్ బచావో ఆల్ ఇండియా నాయకులు డాక్టర్ ఎం.ఎఫ్.గోపీనాథ్, పౌరహక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, మానవ హక్కుల వేదిక (హెచ్ నాయకులు ఎస్.జీవన్ కుమార్, అరుణోదయ నాయకురాలు విమలక్క, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, టిఎస్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ ఎ.వినాయక రెడ్డి, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు బెల్లం నగేష్ ప్రసంగించారు. అంతకు ముందు మావోయిస్టులను అణిచివేసే పేరుతో 2024 జనవరి నుండి ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో ఆదివాసులతో పాటు మావోయిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తల హత్యకాండను కొనసాగిస్తూ గత 17 నెలల కాలంలో దాదాపు 540 మంది చంపివేశారని హత్యకాండను వెంటనే ఆపాలనే తీర్మానాన్ని ప్రవేశపెట్టగా మహాధర్నాలో పాల్గొన్న వ్యక్తులు, ఉద్యమకారులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

చట్టబద్ధంగా ప్రధాని, హోంమంత్రి ముద్దాయిలు : కూనంనేని సాంబశివరావు

గోద్రా ఘటనకు సంబంధించి ఈ దేశ రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన చట్టాల ద్వారా ముద్దాయిగా పేర్కొన్నాబడ్డ వారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ అయితే ఈ దేశంలోని అణగారిన వర్గాల కోసం సర్వస్వం త్యాగం చేసి ఉద్యమాలు చేస్తున్న వారు మావోయిస్టులు అని కూనంనేని సాంబశివరావు అన్నారు. మావోయిస్టులు తప్పు చేస్తే రాజ్యాంగ బద్ధంగా చట్ట ప్రకారం శిక్షించాలి తప్ప భౌతికంగా అంతం చేసే అధికారం మీకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. రేపో, మాపో నరేంద్ర మోదీ, అమిత్ చనిపోతే ఈ దేశంలో ఒక్క కన్నీటి చుక్కను కార్చే వారు కూడ ఉండరని అదే కమ్యూనిస్టులు చనిపోతే యావత్తు ప్రజల గుండెలు బరువెక్కుతాయని తెలిపారు. గతంలో ఫ్యూడల్ వ్యవస్థకు నిజాం నవాబు లాంటి వారు కాపాలగా ఉం నేడు ఫ్యూడల్ వ్యవస్థ కం అతి భయకరమైన నవీన రూపం సంతరించుకున్న కార్పొరేట్ వ్యవస్థకు ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ కాపాల కుక్కలుగా కొమ్ము కాస్తున్నారని ధ్వజమెత్తారు. ఆనాటి బానిసత్వం, వెట్టి, ఉన్న్లు నేడు కూడ ప్రభుత్వం అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో కోట్లాది మందితో వెట్టి చేయిస్తోందని మండి పడ్డారు. అలాంటి వారికి న్యాయం చేయాల్సిన ప్రభుత్వాలు వారి సమస్యలను పై పోరాట శక్తులను అంతం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని పేర్కొన్నారు.

భూమి కోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా నిజాం మేడలు వంచి ప్రపంచ చరిత్రలోనే సువర్ణ, రక్తాక్షరాలతో లిఖించిబడిన మహోత్తర పోరాట గడ్డ హైదరాబాద్ వేదిక నుంచి ప్రధాని నరేంద్ర మోదీ, హోమంత్రి అమిత్ తాము సవాల్ విసుతున్నమన్నారు. కమ్యూనిజం అంతం చేయడం నియంతలైన ముసోలీ, హిట్లర్ కాలేదని, ఇప్పుడు అదే సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న నరేంద్ర మోదీ, అమిత్ తరంకూడా కాదని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేందుకు ఎర్రజెండాలన్ని ఏకం కావాలని కూనంనేని సాంబశివరావు మరోసారి ఆకాంక్షించారు. ద్వారా ఎర్రకోటపై అరుణ పతాకం రెపరెపలాడడమే కాకుండా ఈ దేశ ప్రజలను ఆకాంక్ష నేరవేరుతుందన్నారు.

మావోయిస్టులను కాదు వారి శవాలను చూసిన పాలకులకు భయమే : డాక్టర్ కె.నారాయణ

డాక్టర్ కె.నారాయణ నారాయణ మాట్లాడుతూ మావొయిస్టుల చూడడం కాదు.. వారి శవాలను చూస్తేనే భయపడే పిరికి పందలు ఈ పాలకులని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల ముక్త్ భారత్ కాదు.. త్వరలోనే అమిత్ షా ముక్త్ భారత్ ఉద్యమాలు రాకుండ చూసుకోవాలని హెచ్చరించారు. పక్క దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్ వెల్లువెత్తిన ప్రజా ఉద్యమాలతో అక్కడ పాలకులకు ఏ గతి పట్టిందో కేంద్ర పాలకులు గుర్తుంచుకోవాలని సూచించారు. ఆ దేశంలో నియంత పాలనకు చరమ గీతం పాందుకు వామపక్షాలు, ప్రగతీశీల శక్తులు ఏకతాటిపైకి వచ్చిన మహోత్తరమైప ఉద్యమ ఎత్తుగడలతో సమరశీల పోరాటాలకు శ్రీకారం చూట్టాల్సిన సమయం ఆశనమైందన్నారు. నక్సలైట్లు, ఉగ్రవాదులు వేరని, ఏ జెండా లేని ఉగ్రవాదులతో కేంద్రం చర్చలకు సిద్ధమైనప్పుడు రాజకీయ ఎజెండా ఉన్నా మావోయిస్టులతో చర్చించడానికి అభ్యంతరం ఏమిటాని నారాయణ ప్రశ్నించారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

సమాజంలోని రుగ్మతలను రూపుమాపేది నాటక రంగం

కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

విశ్వంభర, వరంగల్ : సమాజంలోని నెలకొన్న మూఢనమ్మకాలు, పరకట్నం, మహిళలు, బాల బాలికలపై హింస, తదితర సామాజిక రుగ్మతలను రూపుమాపేది నాటక రంగమేనని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ మరియు చలనచిత్ర నాటక రంగ అభివృద్ధి సంస్థ హైదరాబాద్ సౌజన్యంతో వరంగల్ జిల్లా రంగస్థలం కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నగరంలోని పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియంలో జరుగుతున్న 16వ జాతీయస్థాయి నాటక పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈగ మల్లేశం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటక రంగాన్ని భావితరాలకు అందించేందుకు కళాకారులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం ప్రజలు కళాకారులను ఆదుకోవాలని అన్నారు. యువత సన్మార్గంలో నడిపించేది నాటక రంగమే అన్నారు. సమాజంలో జరుగుతున్న రుగ్మతలను ప్రజలకు కళ్ళకు కనిపించేటట్టు చూపించేది నాటక రంగమేనన్నారు. తాను గత 25 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కళాకారులను ప్రోత్సహిస్తూ కళామండలి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో కళాకారులను అన్ని విధాల ఆదుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నాటక రంగ అధ్యక్షులు కాజీపేట తిరుమలయ్య వారి కార్యవర్గ సభ్యులు అందరూ ఈగ మల్లేశం నీ ఘనంగా సన్మానించడం జరిగింది.

సాహిత్య భోజుడు గోన బుద్ధారెడ్డి : మధుసూదనాచారి

విశ్వంభర, హైదరాబాద్ : తెలుగులో తొలి సారిగా వాల్మీకి సంస్కృత రామాయణాన్ని రంగనాథ రామాయణం పేరుతో అనువదించిన సాహిత్య భోజుడు గోన బుద్ధారెడ్డి అని శాసన మండలి ప్రతి పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. అయన అని చెప్పారు శ్రీ త్యాగరాయ గానసభ లో ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా గోన బుద్ధారెడ్డి యాది లో సంస్మరణ సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న మధు సూదనాచారి మాటాడుతూ బుద్ధా రెడ్డి పదమూడవ శతాబ్ది వారు అని కాకతీయ ప్రభువులకు సామంత రాజు రాయచూర్ పరిగణను పాలించారు అని వివ రించారు తెలుగు సాహిత్యం విశిష్ట పెంచిన ఇట్టి వారి గురించి నేటి తరాలు తెలియజేసేందుకు గానసభ చేస్తున్న సేవ మీడియా సహసకారం అభినందనీయం అన్నారు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జయ రాములు మాట్లాడుతూ ఆంధ్ర మహా భారత రచన చేసిన తిక్కన సమకాలీకు డు బుద్ధ రెడ్డి అని రాణి రుద్రమ దేవి సమకాలికుడు ఐన గోన గన్నారెడ్డి కుమారుడు అని తెలిపారు సరళమైన తెలుగు లో బుద్ధ రెడ్డి రాసిన ఉడత సాయం సీతానేషణం వొక నాడు పాఠాలు గా ఉండేవి అని గుర్తు చేశారు గాన సభ అధ్యక్షడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై గాయని లక్ష్మీ శాంతి,రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన మహిళకు తోడుగా నిలిచిన వసుధ ఫౌండేషన్



విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం : వనితల శ్రేయస్సు కోసం నిబద్ధతతో పనిచేస్తున్న వసుధ ఫౌండేషన్ మరోమారు తన సేవా దృక్పథాన్ని చాటిచెప్పింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన కాకర్లపూడి విజయలక్ష్మి అనే మహిళ గడిచిన కొంతకాలంగా తీవ్ర ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. కుటుంబ పోషణ కష్టంగా మారడంతో, ఆమె తమ సమస్యను వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు దృష్టికి తీసుకెళ్లారు.విజయలక్ష్మి పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకున్న చైర్మన్ మంతెన వెంకట రామరాజు, ఆమెకు తక్షణ ఆర్థిక సహాయం అవసరమని గుర్తించి, వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజును సంప్రదించి, రూ.10,000 ఆర్థిక సహాయం అందించాల్సిందిగా సూచనలు జారీ చేశారు.దీననుసరించి మంగళవారం చర్లలోని ఒక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాదాసీదా కార్యక్రమంలో, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం విశ్రాంత కార్యనిర్వహణాధికారి వేగేశ్న రామకృష్ణంరాజు చేతుల మీదుగా విజయలక్ష్మికి రూ.10,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆపదలో అండగా నిలిచిన వసుధ ఫౌండేషన్‌కు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు పాల్గొని, సంస్థ నిబద్ధతను వివరించారు. ''సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు, ముఖ్యంగా మహిళలకు సహాయపడటం మా బాధ్యతగా భావిస్తున్నాం. ఇది ఒక ప్రారంభం మాత్రమే. భవిష్యత్తులో మరింత మందికి సేవలందించేందుకు మా ప్రయత్నాలు కొనసాగుతాయి'' అని తెలిపారు. స్థానికులు వసుధ ఫౌండేషన్ చేస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు. స్వచ్ఛంద సంస్థలు ఇటువంటి కార్యక్రమాలకు ముందుకు రావాలని అభిప్రాయపడ్డారు.

పోలీస్ కమిషనర్‌ను కలిసిన జిల్లా కలెక్టర్

విశ్వంభర, హనుమకొండ : హనుమకొండ జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరీష్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పోలీస్ కమిషనర్ ఛాంబర్ లో కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

నగరంలో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం

విశ్వంభర, హైదరాబాద్ : హైదరాబాద ఉమెన్ సేఫ్టీ విభాగములో మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో, పిల్లలను రక్షించడంలో తమ నిబద్ధతను మరింత పెంచుకోవడానికి హైదరాబాద్ నగర పోలీసులు మంగళ వారం కీలక అడుగు వేశారు. ఇందులో భాగంగా, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం జువైనల్ బ్యూరో యూనిట్ కోసం పునరుద్ధరించబడిన సౌకర్యాలను అధికారికంగా ఏర్పాటు చేసి, దీనితో పాటు, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ తో కలిసి బాధితుల సహాయ విభాగం ను నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు, పిల్లల అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఈ యూనిట్‌కు విస్తృతమైన బాధ్యతలు అప్పగించారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధితులను వారి సొంత రాష్ట్రాలకు తిరిగి పంపించడం, విదేశీ పౌరులను బహిష్కరించడం లాంటి అనేక రక్షణ కార్యక్రమాలను చేపడతారన్నాడు. ఈ కార్యక్రమం లో ఉన్నత అధికారులతో సహా పలువురు సీనియర్ పోలీసు అధికారులు హాజరయ్యారు.

చేతి వృత్తిదారుల వాగ్దానాలను అమలు చేయాలి

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

విశ్వంభర, హైదరాబాద్ : ఉచిత విద్యుత్తు పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వృత్తిదారులకు ప్రభుత్వ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నాడు. తెలంగాణ రజక వృత్తిదాల సంఘం , క్షౌర వృత్తిదాల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి ఫైళ్ళ ఆశయ్య అధ్యక్షతన హైదరాబాదు ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో మంగళవారం మహా ధర్నా లో ఆయన మాట్లాడుతూ డిమాండ్ చేస్తూ జరిగిన వృత్తిదారులకు మెడ్రన్ లాండ్రీ, సెలూన్స్ ఏర్పాటుకు రూ:10లక్షల ఆర్థిక రుణ పథకం అందించాలి. 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు ప్రత్యేక పెన్షన్, ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం , దాసోజు శ్రవణ్ , అరుణోదయ విమలక్క, తెలంగాణ రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఫైళ్ళ ఆశయ్య , గుమ్మడి రాజు నరేష్,తెలంగాణ క్షౌరవృత్తిదాల సంఘం రాష్ట్ర మల్లేశం, రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదం విష్ణు, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన రజక, క్షౌర వృత్తిదారులు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.